# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.20-05-2018.**

## 43 నిముషాల్లో 60 మంది తొలి ఆదర్శ మహిళల గొప్పదనం గురించి అలవోకగా చెప్పి "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం పొందిన చిన్నారి హాసిని

విజ్ఞానం మరియు గణితానికి సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహించిన ప్రతిభా ప్రదర్శనలలో అబ్బురపరిచే జ్ఞాపక శక్తితో ఆకట్టుకుని పలువురి మన్ననలు, ప్రశంసలు అందుకున్న చిన్నారి హాసిని అందరికీ సుపరిచితమే. ప్రతి విషయానికి ఎలక్ట్రానిక్ పరికరాలకు పరిమితమై వాటిపై ఆధారపడున్న ప్రస్తుత పరిస్థితుల్లో 8 సంవత్సరాల చిన్నారి హాసిని తన అపారమైన మేదస్సుతో ప్రతిభకనబరచి ప్రపంచంలో మనిషి మేదస్సు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా నిరూపిస్తుంది. పోలీస్ కమీషనర్ కార్యాలయం పరిపాలనా విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మున్నంగి ఉమాశంకర్ మరియు జ్యోతి దంపతుల కుమార్తె అయిన హాసిని 3వ తరగతి చదువుతుంది.

హాసిని గతంలో నిర్వహించిన ప్రతిభా ప్రదర్శన కార్యక్రమాల్లో తన జ్ఞాపక శక్తిని ప్రదర్శించి ది.9.2.18న **"ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"**లో మరియు ది.21.3.18న **"ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"**లో పేరు సంపాదించి అతిపిన్న వయస్సులో అపార ప్రజ్ఞాశాలిగా ప్రముఖుల నుండి ప్రశంసలు మరియు అవార్డులను అందుకోవడం జరిగింది. ఈ క్రమంలో ది.20.05.2018న నిర్వహించిన **"తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్"** ఎంట్రీ కార్యక్రమంలో కేవలం 43 నిముషాల సమయంలోనే దేశంలో వివిధ రంగాలలో విజయాలు సాధించిన 60 మంది తొలి ఆదర్శ మరియు ప్రముఖ మహిళలకు సంబందించిన పేర్లు, వారు సాధించిన విజయాలు మరియు గొప్పతనం గురించి ఆంగ్ల బాషలో అవలీలగా చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. నిజానికి 60 నిముషాల్లో రికార్డ్సను పూర్తి చేయాల్సి ఉండగా 43 నిముషాల్లోనే పూర్తి చేసి రికార్డ్సులో పేరు నమోదు చేసుకుని దృవపత్రాన్ని అందుకుంది.

ది.20.05.2018న "మహిళా మిత్ర" మరియు వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్" ఎంట్రీ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలిలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన లా & ఆర్డర్ డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ... అతి చిన్న ప్రాయంలోనే అద్భుతమైన జ్ఞాపక శక్తి కలిగి ఉన్న హాసిని ప్రతిభావంతురాలని, ఆమె పోలీస్ కుటుంబానికి చెందడం గర్వకారణమన్నారు. చిన్నారి హాసిని ప్రతిభకు సరైన ప్రోత్సాహం అదే విధంగా మార్గదర్శకాలు అందించి పదునుపెడితే భవిష్యత్తులో మరింతగా రాణించి విజయవాడకు, రాష్ట్రానికి మరియు దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు.

కార్యక్రమానికి న్యాయ నిర్నేతగా కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమతి టి.కనక మహాలక్ష్మి మాట్లాడుతూ... నిర్దేశించిన సమయానికి ముందే రికార్డ్సను పూర్తి చేసిన హాసిని అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని, ఇటువంటి ప్రతిభావంతురాలిని మరింత పదునుపెడితే భవిష్యత్తులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో కూడా స్థానం సంపాదిస్తుందన్నారు.

అలాగే కార్యక్రమంలో పాల్గొన్న క్రైమ్స్ ఏడిసిపి శ్రీమతి ష్రీన్ బేగం, వాసవ్య మహిళా మండలి శ్రీమతి డా॥ కీర్తి గారు మరియు క్లాసికల్ మరియు రింగ్ నృత్యకారిణి కుమారి అంబిక గార్లు హాసిని ప్రతిభను అభినందించి భవిష్యత్తులో మరింతగా రాణించి మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తద్వారా తల్లిదండ్రులకు, విజయవాడ పోలీస్ శాఖకు, రాష్ట్రానికి మరియు దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారి హాసిని తల్లిదండ్రులు శ్రీ మున్నంగి ఉమాశంకర్, జ్యోతి మరియు వాసవ్య మహిళా మండలి సభ్యులు మరియు చిన్నపిల్లలు, మహిళా మిత్ర సభ్యులు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారి హాసిన గతంలో కనబరచిన ప్రతిభ :**

194 దేశాల పేర్లు వాటి రాజధానులు, భాతరదేశంలో రాష్ట్రాలు వాటి రాజధానులు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలు వాటి ప్రధాన కేంద్రాలు, భాతరదేశ ప్రెసిడెంట్లు, ప్రధానులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రస్తుత రాష్ట్ర మంత్రులు పేర్లు అవలీలగా చెప్పడం. గణితంలో డబుల్ డిజిట్స్ మల్టిఫికేషన్, డబుల్ & త్రిపుల్ డిజిట్స్ ఎడిషన్స్, 150 వరకు స్క్వేర్స్, 3 లక్షల వరకు స్క్వేర్ రూట్స్ చేయడం.1901 నుండి 2100 సం॥ వరకు క్యాలెండర్ ఆయా తేదీల్లో వచ్చే వారాల పేర్లు చెప్పడం, బేసి సంఖ్య మ్యాజిక్ స్క్వేర్స్ మరియు 4×4 మ్యాజిక్ స్క్వేర్స్ చేయడం. పిరియాడిక్ టేబుల్స్‌లో 118 మూలకాల పేర్లు, వాటి ఎలక్ట్రాన్‌ల అమరికలు చేయడంతో పాటు ఏదైనా ఇచ్చిన 64 పదాలను జ్ఞాపకం ఉంచుకుని ఆదే వరుసలో రిపీట్ చేయడం.

-- xx --